# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 295 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.13.02.2025 పేజీలు :6 వెల : రూ.4




## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి



## రాజకీయాలకోసం ఉచితాలువద్దుపథకాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం సుప్రీమ్ కోర్టు ఆగ్రహం



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12

పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్ ను విచారిస్తూ ఉచితాలపై సుప్రీంకోర్టు ఫైర్ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం ఉచితంగా రేషన్, డబ్బులు అందుతుంటే ప్రజలు పని చేయడానికి ఇష్టపడటం లేదు. ఉచిత పథకాలతో ప్రభుత్వాలు ప్రజలను పరాన్నజీవులుగా మారుస్తున్నారు ఉచిత పథకాలపై సుప్రీం ధర్మాసనం

## మంగళగిరి లో100 పడకల ఏరియా హాస్పిటల్ నిర్మాణం



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

HM & FW Department – Allotment of land for construction of 100 bedded Area Hospital, Mangalagiri under the administrative control of Directorate of Secondary Health – Modification Orders – Issued.

HEALTH, MEDICAL & FAMILY WELFARE (D1) DEPARTMENT

G.O.MS.No. 28 Dated: 12-02-2025

Read the following:

1. G.O.Ms.No.81, HM&FW(E1)Deptt., dated:26.03.1997.
2. G.O.Ms.No.136, HM&FW(D1) Dept., dated:08.11.2024.
3. From the Director of Medical Education received through E-File No.2665739.
4. From the Director of Secondary Health & APMSIDC received through E-File No.2668013.
5. G.O.Ms.No.9, HM&FW(D1)Deptt., dated:17.01.2025.
6. From the M.D., APMSIDC, A.P., received through E-file.No.2704848, dated:05.02.2025.

-o0o-

**ORDER:**

In the G.O. 5th read above, Government, have allotted the land of Ac.4.00 in S.No.172/14, Chinakakani Village out of 10.00 acres, which was handed over to Dr. NTRUHS duly cancelling the allotment done to Yarlagadda Venkanna Chowdary Medical Foundation Trust, for construction of 100 Bedded Area Hospital, Mangalagiri.

2. The M.D., APMSIDC, A.P., in the e-file 6th read above, has furnished a proposal for allotment of 7.35 Acres instead of 4.0 Acres site in YVC Oncology Wing, Chinakakani for the construction of Area Hospital & for dismantling the existing donated building and registration building constructed by Government.

3. Government after re-examination of the matter and in partial modification to the orders issued in G.O.Ms.No.9, HM&FW(D1)Deptt., dated:17.01.2025, hereby, allot 7.35 Acres in S.No.172/14, Chinakakani Village instead of 4.0 Acres site for the construction of Area Hospital and also accord permission to dismantle the existing donated building and registration building. The existing YVC Oncology wing shall be located at the newly upgraded Govt. Hospital, Mangalagiri.

4. The Director of Medical Education shall take necessary action for suitable accommodation to the existing YVC Oncology wing until the providing of accommodation in the newly upgraded Area Hospital, Mangalagiri.

5. The Director of Medical Education / Director of Secondary Health, A.P. / MD., APMSIDC shall take further necessary action in the matter accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

M.T. KRISHNA BABU
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Director, Directorate of Secondary Health, Lakshmi Elite No.77-2/G, Pathur Road, Tadepalli-522501 Guntur District, A.P.
The Director of Medical Education, A.P., Vijayawada.
The M.D., APMSIDC, Mangalagiri.
The Registrar, NTR University of Health Sciences, A.P., Vijayawada.
The Concerned Officers (through DSH).

**Copy to:**
The PS to Secretary to Hon'ble C.M.
The OSD to Hon'ble Minister(H,FW&ME).
The P.S. to Special Chief Secretary, HM&FW Department.
Sf/Sc (E.File No.2665739).

//FORWARDED::BY ORDER//

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12

మంగళగిరిలో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి స్థలం కేటాయింపు

## గుంటూరులో కిమ్స్ శిఖర ఆసుపత్రిని ప్రారంభించిన సీఎం చంద్రబాబు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12

ఐదు రాష్ట్రాల్లో కిమ్స్ సేవలు అందిస్తోంది..అతి పెద్ద వైద్య సంస్థల్లో కిమ్స్ ఒకటి ఉత్తమ సేవలందిస్తున్న వైద్య సంస్థ కిమ్స్ ప్రతీ కుటుంబంలో ఒక ఐటీ చదువుకున్న వ్యక్తి ఉండాలని 1995లో చెప్పా! దాని ఫలితాలు ఇవాళ మన కళ్లముందు కనిపిస్తున్నాయి1995లో ఐటీ గురించి మాట్లాడా ఇవాళ ఏఐ గురుంచి మాట్లాడుతున్నా భవిష్యత్?లో ప్రపంచాన్ని ఏఐ శాశించిబోతుంది. మన దగ్గర ఎన్ని కోట్లు ఉన్నాయని ముఖ్యం కాదు.. నా దగ్గర ఎంత డేటా ఉందన్నదే ముఖ్యం.లి అప్పట్లో గుండె ఆపరేషన్ చికిత్సకు ఎన్టీఆర్ అమెరికా వెళ్లారు.మా అత్తగారు క్యాన్సర్ తో చనిపోయారు క్యాన్సర్ బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని ఎన్టీఆర్ బసవతారకం ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఎపీ గ్రీన్ ఎనర్జీ హబ్?గా మారబోతోంది సీఎం చంద్రబాబు

## నేడు తెలంగాణలో రాజకీయ పార్టీలతో ఈసీ సమావేశం




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12

తెలంగాణలోని రాజకీయ పార్టీలతో ఈసీ బుధవారం ఉ. 11.30 గంటలకు సమావేశం కానుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 'నోటా''నోటా' తప్పనిసరి, ఓటర్ల తుది జాబితా ఖరారుపై చర్చించనుంది. ఇప్పటికీ పలు రాష్ట్రాలు పాటిస్తున్నట్లు.. పంచాయతీ ఎన్నికల్లో నోటాను కూడా ఒక అభ్యర్థిగా పెట్టాలని ఎన్నికల కమిషన్ అనుకుంటోంది. నోటాను 'కల్పిత'కల్పిత ఎన్నికల అభ్యర్థి'గాఅభ్యర్థి'గా పరిగణించడం కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ రాజకీయ పార్టీల అభిప్రాయాన్ని తీసుకోనుంది.

## మార్చిలో మెగా డి ఎస్ సి నోటిఫికేషన్




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12

మెగా డి.ఎస్.సినోటిఫికేషన్ మార్చిలో విడుదల చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ తెలిపింది. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గతంలోనే జీవో జారీ చేశామని, జూన్ నాటికి బడుల్లో కొత్త టీచర్లు ఉంటారని వివరించింది. కార్యదర్శుల సమావేశంలో విద్యాశాఖపై ఆ శాఖ కార్యదర్శి కోన శశిధర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జీవో 117కు త్వరలో ప్రత్యామ్నాయం తీసుకొస్తామన్నారు.

## రేపు పార్లమెంట్ ముందుకు ఇన్‌కం ట్యాక్స్ బిల్లు..

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12

హైదరాబాద్ : రేపు పార్లమెంట్‌లో కొత్త ఇన్‌కం ట్యాక్స్ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనుంది. 536 సెక్షన్లు, 23 చాప్టర్లు, 622 పేజీలతో బిల్లును రూపొందించినట్లు సమాచారం. 1961 నుంచి ఉన్న పాత బిల్లుకు స్వస్తి పలకనున్న కేంద్రం, ఏప్రిల్ 1 నుంచి కొత్త ట్యాక్స్ బిల్లును అమల్లోకి తీసుకురానుంది. దీని ద్వారా ట్యాక్స్ విధానం సులభతరం కానుందని కేంద్రం తెలిపింది.

## హాట్‌టాపిక్‌గా మారిన మెగాస్టార్ చిరంజీవి వ్యాఖ్యలు!


హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12




బ్రహ్మా ఆనందం' ప్రీరిలీజ్ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన చిరు ఇంట్లో 'లేడిస్ హాస్టల్ వార్డెన్' ఫీలవుతానన్న వ్యాఖ్యానించిన చిరంజీవి సోషల్ మీడియాలో హాట్‌టాపిక్‌గా మారిన చిరంజీవి వ్యాఖ్యాలు మా ఇంట్లో ఆడపిల్లలందరినీ చూస్తుంటే మా ఇల్లు లేడీస్ హాస్టల్‌లా నేను వాళ్లకు వార్డెన్‌లా అనిపిస్తాను. అందుకే రామ్‌చరణ్ మళ్లీ ఆడపిల్లను కంటాడేమో అని భయమేసి.. ఒక మగ పిల్లాడిని కనరా.. మన లెగసీని కంటిన్యూ చేస్తాడు అన్నాను' అన్నారు అగ్ర నటుడు చిరంజీవి నవ్వుతూ. మంగళవారం జరిగిన 'బ్రహ్మా ఆనందం' ప్రీరిలీజ్ వేడుకలో చిరంజీవి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అంతేకాదు, చిరంజీవి చేసిన ఈ వ్యాఖ్యలపై కొంతమంది మహిళలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఆయన లాంటి గొప్ప వ్యక్తి పబ్లిక్ ఫంక్షన్స్‌లో ఇలా మాట్లాడటం సరికాదని సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు. మంగళవారం సాయంత్రం జరిగిన 'బ్రహ్మా ఆనందం' ప్రీరిలీజ్ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి, యాంకర్ సుమ అడిగిన ప్రశ్నకు ఈ విధంగా స్పందించారు. అయితే మెగాస్టార్ ఈ మాటలు కేవలం ఇంట్లో తన మనవరాళ్లతో తన పరిస్థితి గురించి చమత్కారంగా అన్నారే తప్ప ఆయన మహిళలను ఎంతో గౌరవిస్తారని, అది ఆయన అభిప్రాయం కాదని చాలామంది అంటున్నారు.

## మేడారం చిన్న జాతర.. 200 ప్రత్యేక బస్సులు

ములుగు నివాస్ న్యూస్ 12



ములుగు జిల్లాలోని మేడారంలో సమ్మక్క, సారలమ్మ చిన్న జాతర ప్రారంభమైంది. రూ.5.30కోట్లతో ప్రభుత్వం జాతరకు ఏర్పాట్లు చేసింది. మేడారం వెళ్లే భక్తుల కోసం 200 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ వెల్లడించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వస్తుండడంతో, వెయ్యిమంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. జంపన్నవాగు వద్ద జల్లు స్నానాలు, దుస్తులు మార్చుకునేందుకు గదుల ఏర్పాటు చేశారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం రూ.2 వేల కోట్లు అయితే జగన్ ది రూ.20 వేల కోట్లు


ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12



ఏపీలో అధికార కూటమిలోని కీలక భాగస్వామి టీడీపీకి చెందిన యువ నేతలు ఒక్కొక్కరుగా ఆక్టివేట్ అయిపోతున్నారు. ఇప్పటికే కేంద్ర మంత్రిగా ఉన్న కింజరాపు రామ్మోహన్ నాయుడు ఓ రేంజిలో దూసుకుపోతున్నారు. ఇక నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా నిర్మాణాత్మకంగా సాగుతున్న తీరు వైరి వర్గాలను భయకంపితులను చేస్తోంది. తాజాగా వీరి బాటలోనే సానా సతీష్ రంగంలోకి దిగిపోయారు. వాస్తవానికి సానా సతీష్ కు రాజకీయాలు కొత్తేనని చెప్పాలి. మొన్నటిదాకా వ్యాపారాల్లో బిజీబిజీగా గడిపిన సానా.. ఇటీవలే టీడీపీ తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. వచ్చిరావడంతోనే ఆయన తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో చురుగ్గా పాలుపంచుకొంటున్న సానా.. వైసీపీ ఎంపీలు చేస్తున్న దాడులను తిప్పికొడుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సానా ఓ రేంజిలో విరుచుకుపడ్డారు. వైసీపీ హయాంలో పోలవరం ప్రాజెక్టుపై గాని, వైజాగ్ స్టీల్ ప్లాంటుపై గాని ఏమాత్రం పట్టనట్టు వ్యవహరించిన మిథున్ ఇప్పుడే వాటిపై ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. గతంలో వైసీపీకి 22 మంది లోక్ సభ సభ్యులు ఉన్న అంశాన్ని ప్రస్తావించిన సాను అంత మంది ఎంపీలతో కూడా వైసీపీ ఏమీ సాధించలేక పోయిందని తూర్పారబట్టారు. అధికారంలో ఉండగా రాష్ట్ర బాగోగులు పట్టని మిథున్ కు ఇప్పుడే రాష్ట్రం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. అనంతరం ఏపీలో వైసీపీ హయాంలో చోటుచేసుకున్న లిక్కర్ స్కాం గురించి సానా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో కేవలం రూ.2 వేల కోట్ల విలువ చేసే లిక్కర్ స్కాం జరిగితేనే సీఎం, డిప్యూటీ సీఎంలు అరెస్ట్ అయ్యారని సానా తెలిపారు. అదే ఏపీలో రూ.20 వేల కోట్ల మేర లిక్కర్ స్కాం జరిగిందన్న సానా.. అందులో ఎవరెవరు అరెస్ట్ అవుతారన్నది త్వరలోనే తేలుతుందన్నారు. ఏపీ లిక్కర్ స్కాములో మిథున్ రెడ్డికి పాత్ర ఉందని కూడా సానా సంచల ఆరోపణ చేశారు. తానూ చేసిన స్కాం లు బయటకు రాకుండా ఉ ఒడేలా మిథున్ ఇతర అంశాలను ప్రస్తావిస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే మార్గదర్శిలో కుంభకోణం జరిగిందని మిథున్ చెబుతున్నారన్నారు. గత ఐదేళ్ల కాలంలో మార్గదర్శి అంశాన్ని ఎందుకు ప్రస్తావించలేదని కూడా సానా నిలదీశారు. ఏపీలో చోటుషేసుకున్న లిక్కర్ స్కాం పై దర్యాప్తు చేయాలని ఇప్పటికే తాను కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశానని సానా చెప్పారు. ఈ మేరకు తన వద్ద ఉన్న పలు ఆధారాలను కేంద్రానికి అందించానని కూడా ఆయన చెప్పుకొచ్చారు. లిక్కర్ స్కాములో మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డిలతో పాటు ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది అన్న దానిపై సమగ్ర దర్యాప్తు జరిగేలా చూస్తామన్నారు. పెద్దిరెడ్డి ఫామిలీ చిత్తూరు జిల్లాలో చేసిన అక్రమాలపై కూడా ఆధారాలు సేకరిస్తున్నామని చెప్పిన సానా.. వాటిపైనా విచారణ జరిగేలా చర్యలు చేపడతామని తెలిపారు. వైసీపీ నేతలు చేసిన ఏ ఒక్క అక్రమాన్ని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పనా సానా వైసీపీకి ముందున్నది ముసళ్ల పండగేనని హెచ్చరికలు జారీ చేశారు.

## ఫ్రాన్స్‌లో భారత నూతన కాన్సులేట్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12




హైదరాబాద్ : ఫ్రాన్స్‌లోని మార్సెయిల్‌లో భారత నూతన కాన్సులేట్‌ను ప్రధాని మోడీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. అంతకు ముందు మేక్రాన్‌తో కలిసి భారత అమరవీరులకు మోడీ నివాళులు అర్పించారు. మొదటి ప్రపంచ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన భారత సైనికుల త్యాగాలకు గుర్తుగా గతంలో ఆ దేశ ప్రభుత్వం మార్సెయిల్ ప్రాంతంలో యుద్ధ స్మారకం నిర్మించింది. కామన్వెల్త్ వార్ గ్రేవ్స్ కమీషన్ చే దీని నిర్వహణ బాధ్యతలు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగినట్లు పీఎంఓ వెల్లడించింది. ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ, ప్రాంతీయ సమస్యలపై చర్చలు జరిపినట్లు పేర్కొంది. సాంకేతికత, రక్షణ, పౌర అణుఇంధనం, అంతరిక్షం తదితర రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలని అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ మంగళవారం పారిస్ వేదికగా జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి సహ అధ్యక్షుడిగా వ్యవహరించారు.

# యాదగిరి కుటుంబంని పరామర్శించిన మాజీ వైయస్ చైర్మన్ అహిర్ పరశురాం



**నివాస్ న్యూస్/ నారాయణఖేడ్..**

నారాయణఖేడ్ పట్టణం దత్తాత్రే కాలనీ గత15రోజుల క్రితం దత్తాత్రేయ కాలనీ లో మరణించిన, కూరగాయల నరసమ్మ, కుటుంబాన్ని పరామర్శించిన, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అహిర్ పరశురాం, ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి, మీకు అండగా ఉంటానని యాదగిరికి ఆర్థిక సాయం అందజేశారు. వీరి వెనుక దత్తాత్రేయ కాలనీవాసులు, శివ, అంబాదాస్, రాజు, దుర్గయ్య, జ్ఞానేశ్వర్, బాల్రాజ్, గణపతి, లక్ష్మణ్ నాయక్, లక్ష్మణ్, పండరి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు మరమ్మత్తులు చేయాలి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం క్రిష్ణ మండల పరిధిలోని తెలంగాణ సరిహద్దు నుండి 5 కిలో మీటల వెనుక కున్సీ జైన్ మందిర్ దగ్గర జాతీయ రహదారి లో కెనాల్ కల్వర్ట్ దగ్గర రోడ్డు మొత్తం దిగినది అటు వైపు తెలియక ప్రయాణిస్తున్న ప్రయాణికుల బైకులు మరియు కార్లు ప్రమాద వశత్తు కింద పడి చేతులు కాళ్ళు విరిగిన సంఘటనలు ఉన్నాయి. కావున సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకొని రోడ్డు మారమ్మత్తు చేయించలానీ బీజేపీ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, బి ఆర్ ఎస్. నాయకులు మాజీ వైస్ ఎంపీపీ గజ్జి ఆంజనేయులు, మ్యాకలి సురేష్ డిమాండ్ చేశారు. లేని యెడల బీజేపీ టిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమం లో ఆడపడ సురేష్, నర్సింహా రెడ్డి పాల్గొన్నారు

# 14 ఫిబ్రవరిని వీర జవాన్ల దినోత్సవంగా జరుపుకుందాం

## అమర జవాన్ల త్యాగాలను స్మరించుకుందాం




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14 ని అమరవీరుల దినోత్సవంగా జరుపుకుందాం అను గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాగనూరు మండల సంయోజక్ వంశీ మాట్లాడుతూ ప్రేమికుల రోజు ను పాశ్చాత్య దేశాల విష సంస్కృతి విడనాడాలని సూచించారు. ఫిబ్రవరి 14 న పుల్వామా దాడిలో దేశం కోసం వీరమరణం పొందిన ఆర్మీ జవాన్లను స్మరించుకుని వారికి ప్రతి ఒక్కరూ నివాళులు అర్పించాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో బజరంగ్ దళ్, గోరక్ష ప్రముఖ్ విష్ణు, సురక్ష ప్రముఖ్ పవన్,రవి,శారీరక ప్రముఖ్ వాబయ్యా,,బజరంగ్ దళ్ కార్యకర్తలు సుమంత్ రామకృష్ణ,గోకులు,శివ, సందీప్,నవీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అవగాహన సదస్సు..



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

జూలపల్లి : జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో బుధవారం ఎస్సై సనత్ కుమార్ రెడ్డి ఎన్నికల దృష్ట్యా ఎలాంటి గొడవలు జరగకుండా ఉండాలని గ్రామస్తులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఇందులో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు గురించి, దొంగలను గుర్తించేందుకు, తాళం చేసే ధ్వనుల వివరించి తెలిపారు. దొంగలను పట్టుకోవడం సులభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దండ వెంకటేశం, సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్ సతీష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ స్పెల్ బి పోటీల్లో విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థులకు బహుమతులు



**నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్**

రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ స్పెల్ బి పోటీల్లో విజ్ డమ్ హై స్కూల్ విద్యార్థులు అపూర్వ ప్రతిభను కనబరచి నగదు బహుమతులను సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. నిన్న సాయంత్రం హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో వివిధ జిల్లాల నుంచి దాదాపు 70 పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా విజ్ డమ్ హై స్కూల్ కు చెందిన 10వ తరగతి విద్యార్థి అల్లి అర్జున్ రాష్ట్రస్థాయిలో సూపర్ సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి 10,116 రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీ సాధించగా, ఇదే సూపర్ సీనియర్స్ విభాగంలో 9వ తరగతికి చెందిన దీపక్ తృతీయ స్థానంలో నిలిచి 2,116 రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీ, జూనియర్స్ విభాగంలో 3వ తరగతికి చెందిన రాయిడి హిమచరితా రెడ్డి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి 5,116 రూపాయల నగదు బహుమతి తో పాటు ట్రోఫీ ని కైవసం చేసుకోవడం జరిగింది. వీరితోపాటు 10వ తరగతి సాయికిరణ్, 7వ తరగతి రిత్విక, సమన్విత, 6వ తరగతి సాఫ్రిన్, 3వ తరగతి వాత్సల్య, 2 వ తరగతి అర్జున్ కృష్ణ లు ప్రోత్సాహక బహుమతులను సాధించడం జరిగింది. ఈ బహుమతులను ప్రముఖ సినీ గేయ రచయిత, ప్రజా కవి జయరాజ్, గేయ రచయిత యస్బాల్, అక్షర నిర్మాణం ఫౌండేషన్ చైర్మన్ మంచాల నాగరాజు, నిర్మలా రాజన్ అందించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరచి పాఠశాల ప్రతిష్టను ఇనుమడింపజేసిన విద్యార్థులను మరియు గైడ్ టీచర్ వీరభద్రయ్య, రాజేంద్రప్రసాద్, చెన్నస్వామి, దివ్య జ్యోతి, పృథ్వి, సునీత గార్లను పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ ఇన్చార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తాన, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# ప్రతి గిరిజన రైతులకు రైతు భరోసా అందించాలి



**నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్**

పోడు పట్టాలు కలిగిన ప్రతి నిరుపేద గిరిజన రైతులకు రైతు భరోసా పెట్టుబడి సహాయాన్ని అందించాలని ఈరోజు ఉమ్మడి మంగళవారి పేట గ్రామ రైతుల ఆధ్వర్యంలో ఆర్డీవో నర్సంపేట కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి మంగళవారి పేట గ్రామ రైతులు మాట్లాడుతూ... గత ప్రభుత్వం మా భూములకు పోడుపట్టా హక్కు పత్రాలను కల్పించి రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సహాయాన్ని అందించింది కానీ ఈ ప్రభుత్వం వానకాలం రైతు బంధు ఇవ్వకపోగా.. ప్రస్తుతం ఇస్తున్న రైతు భరోసాలో మా నిరుపేద గిరిజన రైతుల ఖాతాలో ఇలాంటి నిధులు జమ కాలేదు కానీ ప్రభుత్వం ఒక ఎకర రెండు ఏకరాలలోపు భూమి ఉన్న రైతులకు నిధులు జమ చేసేసామని ప్రకటనలు చేస్తున్నారు, ఈ సందర్భంగా ఎకరం రెండు ఎకరాల లోపు భూమి ఉన్నా మా గ్రామంలో ఏ ఒక్కరికి ఈ రైతు భరోసా నిధులు జమ కాలేదు కారణం ఏదైనా అర్హులు గా ఉన్న ప్రతి ఒక్క గిరిజన రైతులకు రైతు భరోసా ఆర్థిక సహాయం అందించాలని ఉమ్మడి మంగళ వారి పేట ఆరు గ్రామాల రైతుల తరఫున ఆర్డీవో కి వినతి పత్రం అందించామని తెలిపారు

# రెంటాల.రమేష్ నీ పరామర్శించి, ఆర్థిక సహాయం చేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ది:-12/2/2025 బుధవారం ఖమ్మం రూరల్ మండలం,ఏం వెంకటాయపాలెం కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రెంటాల.రమేష్ ఇటీవల క్యాన్సర్ కు గురై హైదరాబాద్ లోని యశోదా హాస్పిటల్ లో చికిత్స పొంది, ఏం.వెంకటాయపాలెం లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ, వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి బాధితుడిని పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.వారికి మరియు వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కల్లెం.శేష్ రెడ్డి,ఖమ్మం రూరల్ మండల నాయకులు నాగండ్ల.ఉపేందర్,పాపిట్ల.శ్రీను,గ్రామ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ,రాజ్ కుమార్,సురేష్,వెంకటేశ్వర్లు,యుగంధర్,సత్తార్ తదితరులు పాల్గొన్నారు

# అనుమతి లేని కట్టడం కూల్చివేత..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**


వేములవాడ :వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తు భవనం పైభాగాన్ని మంగళవారం మున్సిపల్ అధికారులు తొలగించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సదరు భవన యాజమాని జి ప్లస్ 2 భవన నిర్మాణానికి మున్సిపల్ నుండి అనుమతి తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా అదనపు 3వ అంతస్తు నిర్మించినట్లు తెలిపారు. దీనికి తోడు ఈ భవన నిర్మాణానికి సంబంధించి యాజమాని కుటుంబ సభ్యుల మధ్య వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలతో భవనంపై అంతస్తును తొలగించినట్లు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలి

**అక్రమ నిర్మాణదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఎం సిపిఐ (యు) ఆందోళన**

**నివాస్ న్యూస్ నర్సంపేట**




ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నర్సంపేట పట్టణంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 12-2-2025 రోజున నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఎం సి పి ఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టడం జరిగింది . నర్సంపేట పట్టణంలో నెక్కొండ రోడ్డులో గ్రీన్ ల్యాండ్ పార్క్ వెనకాల మరియు నెక్కొండ రోడ్డులోని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లే దారిలో , మరియు ద్వారకపేట రోడ్డులో రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వెళ్లే దారిలో అక్రమంగా నిబంధనలు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఎం సిపిఐ (యు)రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ ,నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు .ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో అక్రమ నిర్మాణాలపై వినతిపత్రం అందజేయడం జరిగింది . మున్సిపల్ అధికారులు కేవలం మామూళ్లకు అలవాటు పడ్డారని ,సామాన్య ప్రజలు ఒక ఇల్లు నిర్మాణం చేసుకోవాలంటే నెలల తరబడి మున్సిపల్ ఆఫీస్ చుట్టూ తిరిగిన పర్మిషన్ ఇవ్వకుండా , అదే డబ్బున్న బడాబాబులు డబ్బులకు ఇవ్వగానే నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తూ యదేచ్చగా దోపిడి కొనసాగిస్తున్నారని మండిపడ్డారు .వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చివేసి వారిపై చర్యలు తీసుకోవాలని , లేని పక్షంలో దశల వారి ఆందోళనకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎం సి పిఐ(యు) డివిజన్ నాయకుడు అనుమాల రమేష్ ,విద్యార్థి సంఘం నాయకురాలు గణిపాక బిందు ,టౌన్ నాయకులు బైరబోయిన నరసయ్య జన్ను విజయ దొమ్మాటి విమల జి లక్ష్మి జే , సమ్మక్క ,అరుణ తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రుల దీవెనలే పిల్లలకు శ్రీరామ రక్ష

**-ఘనంగా శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో సామూహిక తల్లిదండ్రుల పూజా కార్యక్రమం**

**-పూజలు నిర్వహించిన సంత్ శ్రీ ఆశారాంజీ ఆశ్రమం, యువ సేవా సంఘ్**






**బొల్లారం: ఫిబ్రవరి 12 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

జన్మనిచ్చిన తల్లిదండ్రుల దీవెనలు పిల్లలకు శ్రీరామ రక్ష అని సంత్ శ్రీ ఆశారాంజీ ఆశ్రమం, యువ సేవా సంఘ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక తల్లిదండ్రుల పూజా కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఉన్న శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం, బాచుపల్లి, మల్లంపేట, మియాపూర్, ఆర్.సి. పురం మరియు చుట్టుపక్కల ప్రాంతాల పాఠశాలల నుండి వేలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొని తల్లిదండ్రులను వారివారి పిల్లలు పూజించి, వారికి ప్రదక్షిణలు చేసి, వారి ఆశీర్వాదాలను తీసుకొని ప్రేమికుల దినోత్సవాన్ని జరుపుకోవద్దని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 14కి ముందు 2025 జనవరి, ఫిబ్రవరిలో భారతదేశంలోని వేలాది పాఠశాలల్లో నిర్వహించబడింది. కాగా ఫిబ్రవరి 11న రాత్రి సమయంలో బొల్లారంలోని శ్రీ శ్లోకా ఇంటర్నేషనల్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మొత్తం 32 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సుమారు 4000 మందికి పైగా తల్లిదండ్రులు మరియు పిల్లలు హాజరయ్యారు. ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంతో అభినందించారు. సానుకూలతతో నిండిన ఈ అద్భుతమైన కార్యక్రమంలో పిల్లలు సమిష్టిగా వేలాది మంది తల్లిదండ్రులను పూజించి, హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, 'మీ తల్లిదండ్రులను మర్చిపోవద్దు' 'మాత్ పితా గురు ప్రభు చార్నోన్ వే ప్రణవత్ భారం బార్' వంటి భజనలు ప్రదర్శించబడినప్పుడు, కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు, వారి పిల్లలు తీవ్రంగా ఏడ్వడం ప్రారంభించారు మరియు హృదయాన్ని హత్తుకునే భావోద్వేగ దృశ్యం కనిపించింది. పిల్లలందరూ తమ తల్లిదండ్రుల పాదాలకు తల వంచి, వారిని గొప్పతనానికి నడిపించే, జీవితంలో విజయ శిఖరాన్ని తాకే వారి సూచనలన్నింటినీ పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. 2007 సంవత్సరంలో సంత్ శ్రీ ఆశారాంజీ బాపు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 14న తల్లిదండ్రుల పూజా దినోత్సవాన్ని జరుపుకుంటామని సంకల్పం చేశారు. గత 16 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిరంతరంగా నిర్వహించబడుతోందని కార్యక్రమం నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వి. చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, బొల్లారం మున్సిపాలిటీ బీజేపీ టౌన్ ప్రెసిడెంట్ కొత్వాల్ ఆనంద్ కృష్ణ రెడ్డి,కొత్వాల్ రాజి రెడ్డి,శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి, వాగ్దేవి పాఠశాలల కరెస్పాండంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, గ్లోరియస్ పాఠశాల కరెస్పాండంట్ సింహాచలం, కార్యక్రమ నిర్వాహకులు శరత్ పోతుల, అశ్విన్ పతంగ్, ఆశీస్ అగర్వాల్, విజయ్ పారిక్, మాలతి, డా.వికాస్ శర్మ , మనోజ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన కాట శ్రీనివాస్ గౌడ్





**పటాన్ చెరు: ఫిబ్రవరి 12 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

పటాన్ చెరు నియోజవర్గానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన రూ.8,85,500 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పంపిణి చేసారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందుకు తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందని, ఆర్థిక స్థోమతలేక వివిధ అనారోగ్యాలతో బాధ పడుతూ వైద్య సేవలకు డబ్బులు లేని నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందించడంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు .

# జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

**నివాస్ న్యూస్ ప్రతినిధి** సిరిసిల్ల : జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక మొబైలైజేషన్ లో భాగంగా బుధవారం జిల్లాలోని సర్ధాపూర్ బెటాలియన్లో గల ఫైరింగ్ రేంజ్ లో ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించారు. వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న, అధికారులకు సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షించారు.అనంతరం ఎస్పీ ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది



వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్ల కోసం రాస్తారోకో నిర్వహించిన గ్రామ ప్రజలు






నివాస్ న్యూస్ నారాయణఖేడ్

నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్, సత్యగామా, అంత్వర్, జుక్కల్, చందాపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు వారి గ్రామాలకు సంబంధించిన రోడ్లను నిర్మించాలని గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీష్ రావు గారి కృషి వల్ల నారాయణఖేడ్ నియోజకవర్గానికి అనేక నిధులు రాబట్టి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అలాగే ఈ గ్రామాలకు సంబంధించిన రోడ్ల కోసం జీవో కూడా తీసుకువచ్చి నప్పుడు ప్రారంభించే లోపం ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి నిర్లక్ష్యం అయినందువలన పనులు జరగలేదు అని నేను ఎమ్మెల్యేగా గెలుపొంది ఉంటే ఈపాటికి ఈ గ్రామాలకు సంబంధించిన రోడ్ల పనులు పూర్తి అయ్యేవని తెలిపారు. ఈ చేతకాని దద్దమ్మ ఎమ్మెల్యే మరియు ఎంపీ గారు గెలుపొందిన సంవత్సరం గడిచిపోయిన ఇంకా వీటి పనులు ప్రారంభించక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మీకు దమ్ముంటే అభివృద్ధి చేయండి లేదంటే రాజీనామా చేయండి అని సవాలు చేశారు.. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, తాజా మాజీ సర్పంచులు వెంకటేశం, రాజు, సల్మాన్, కృష్ణ,మాజీ ఎంపీటీసీ ముజామిల్, నాయకులు లక్ష్మణ్ రావు అడ్వకేట్, రాజిరెడ్డి, రాములు, మహేష్, శ్రీను, సురేష్, రాములు, రవి, షమీం పటేల్, యూసుబ్, గోపాల్, బీరుగొండ, సంజీవరెడ్డి, లక్ష్మణ్, మల్లయ్య, అంజయ్య, రాజు, రాజేందర్రావు, వినయ్, నర్సింలు, సాయిలు, అంజయ్య, తదితరులు ఉన్నారు.

## ఈరోజు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు




నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్

13.02.2025 గురువారం. ఫీడర్ నిర్వహణ కారణంగా ఈ క్రింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లేదు, ఈ క్రింది ఫీడర్లపై పి . ఎం.ఐ పనిచేస్తుంది

1) 11 కెవి కరీంగుడా ఎగ్ల్ ఫీడర్ రాంపాలి డేరా సబ్‌స్టేషన్ నుండి మధ్యాహ్నం 02:00 నుండి మధ్యాహ్నం 3:00 వరకు,

కప్పబడిన ప్రాంతాలు: జాఫర్గుడా, తుర్కా దయారా, బాలా వికాస్, దయారా విలేజ్ ఎజిఎల్.

ల2) కీసారా సబ్‌స్టేషన్ నుండి 11 కెవి వర్ధన ఫీడర్ మధ్యాహ్నం 03:00 నుండి 04:00 వరకు, కవర్లు ఉన్నాయి: పాత కలెక్టర్ కార్యాలయం, ధన్యవాదాలు అభినందనలు. ఎస్. మురళీ కృష్ణ ఏ ఏ ఈ/ఒ పి/కీసర ఎస్ ఇ/ఒ పి/హెచ్ బి జి, డి ఇ/ఒ పి/కె ఎస్ ఆర్, ఏ డీ ఈ/ఒ పి/కె ఎస్ ఆర్ కు సమర్పించిన కాపీ

## తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంలో దోషులను అరెస్ట్ చేయడం సంతోషం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12

భవిష్యత్తులో కూడా ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత ఉంది దక్షిణ భారతదేశ ఆలయాల సందర్శన పూర్తిగా వ్యక్తిగత అంశం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

## భద్రాద్రి జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య సినిమా వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నివాస్ న్యూస్ కొత్తగూడెం:

మంగళవారం కొత్తగూడెం పట్టణ కేంద్రంలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం దగ్గర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సినిమా వాల్ పోస్టర్ ఆవిష్కరణ భద్రాద్రి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, భద్రాద్రి జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు పామర్తి అంకినీడు ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పామర్తి అంకినీడు ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం అంటూ ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4,500 మంది తెలంగాణ పౌరులు చనిపోవడం జరిగిందని తెలిపారు. వారి త్యాగాలను నేటి తరానికి తెలియజేస్తూ దొడ్డి కొమరయ్య సినిమా తీయడం ఎంతో అభినందనీయమైన విషయం అని అన్నారు. టీపిసిసి సభ్యులు నాగ సీతారాములు మాట్లాడుతూ మనకోసం ప్రాణ త్యాగులు చేసిన మహనీయులను గుర్తు చేసుకోవడం మన కర్తవ్యం అందుకే దొడ్డి కొమరయ్య చిత్రాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. మాజీ కౌన్సిలర్,సీనియర్ నాయకులు కనుకుంట్ల కుమార్ మాట్లాడుతూ ఇప్పటికైనా తెలంగాణ వీరుల చరిత్రలు బయటికి రావాలని అన్నారు. జిల్లా బిసి కార్య నిర్వహణ అధ్యక్షులు కౌరగాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య చిత్రాన్ని తెలంగాణలో ఉన్న 234 కులాలు కలిసి నిర్మించడం అన్నది ఒక అద్భుతం అని కొనియాడారు. చిత్ర దర్శకులు సేనాపతి మాట్లాడుతూ ఏ ప్రజల కోసమైతే ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులు చనిపోయారో...అదే నేటి ప్రజలు సహనిర్మాతలై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమరయ్య సినిమా సహనిర్మాతలు దూడల బుచ్చయ్య, సత్యనారాయణ, భూక్యా రమేష్,రమణారావు, కొండల రావు,చెన్నకేశవులు, రామకృష్ణ,విజయలక్ష్మి, రామకృష్ణ,ధరావత్ చిదంబర రావు, కీసర నగేష్,జిల్లా కన్వీనర్ బండి రాజు గౌడ్,సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్, గౌరవ సలహాదారులు సాంబయ్య, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీరాములు గౌడ్,రాష్ట్ర గౌరవ సలహాదారులు మల్లెల రామనాథం,ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ సోమేశ్వర గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సమ్మయ్య,జిల్లా వైస్ చైర్మన్ జి గోపి,సలహాదారులు బి.శంకర్, సీనియర్ నాయకులు బి.సత్యనారాయణ,జాయింట్ సెక్రటరీ బి.నరసింహ, బీసీ సంఘం జిల్లా లీగల్ అడ్వైజర్ మొండు రాజమల్లు,మండల ప్రెసిడెంట్ వెంకట రమణ,జిల్లా ఆఫీస్ సెక్రటరీ, జిల్లా కోశాధికారి వేణు మహేష్ గౌడ్ కొత్తగూడెం నియోజకవర్గ నాయకులు కె.శంకర్,ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు జి.సత్యనారాయణ,అశ్వరావుపేట నియోజకవర్గం నాయకులు భూపతి శ్రీనివాస్,టౌన్ అధ్యక్షులు కాసోజు రామాచారి,కొత్తగూడెం డివిజన్ సెక్రటరీ మహంకాళి బిక్షపతి,జిల్లా జాయింట్ సెక్రటరీ,పూసల సంఘం జిల్లా అధ్యక్షులు పొదిల సర్వేశ్, కో కన్వీనర్ నాగారపు సతీష్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి సుంకర అజిత్ కుమార్,జాయింట్ సెక్రటరీ తూముల శ్రీనివాస్,జిల్లా మహిళ అధ్యక్షురాలు కొదురుపాక మీనాక్షి,మైనారిటీ జిల్లా అధ్యక్షురాలు బేగం మేడం,బిసి గౌరవ జిల్లా అధ్యక్షురాలు బోర్ర జయమ్మ, జిల్లా మహిళా కమిటీ వైస్ ప్రెసిడెంట్ కొచ్చర్ల కమలా రాణి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగుళ్ల సుజాత, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొంపల్లి మునీల,టౌన్ సెక్రటరీ బండారి రాజేశ్వరి,జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ వాసర్ల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సహించాలి




జిన్నారం: ఫిబ్రవరి 12 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం పుట్టగూడా ప్రాథమిక పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతున్న అవుసుల కీర్తన తెలంగాణ విద్యాశాఖ నిమిషానికి 50 పదాలు చదవాల్సిందిగా విద్యార్థి సామర్థ్యాలను నిర్దేశించగా దాన్ని అధిగమించి అవుసుల కీర్తన తన ప్రతిభ చాటింది. ఇంగ్లీషులో నిమిషానికి 182 పదాలు చదివినది. ఇలాంటి విద్యార్థులకు విద్య లో రానిచ్చేలా ప్రోత్సహించలని ప్రాథమిక పాఠశాల ప్రాధ్యనోపాధ్య యురాలు ఏం. రేణుక దేవి అన్నారు. విద్య లో రానిస్తే భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధిస్తారని తెలిపారు.

## మెరుపు సమ్మెకు సిద్ధమైన 1962 సిబ్బంది




నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా నిలిచిపోనున్న 1962 వశు సంచార వాహన సేవలు -కొన్ని నెలలుగా వేతనాలు అందక 1962 సిబ్బంది వెతలు -దిన దిన గండంగా కుటుంబ పోషణ - 1962 సిబ్బంది పై కరుణ చూపని ప్రజా ప్రభుత్వం నారాయణపేట జిల్లా: వారు మూగజీవాల సేవలో ముందుంటారు కానీ వారు అందిస్తున్న సేవలపై ప్రభుత్వం మాత్రం శీతకన్ను చూపిస్తుందని 1962 సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1962 వశు సంచార వాహన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో మూగజీవాల ప్రాణాలు నిలుపుతున్న సిబ్బందికి మాత్రం చాలి చాలని జీతాలతో అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియక అర్ధాకలి తో అలమటిస్తున్నారు. ప్రభుత్వం సిబ్బంది జీతాల నిధులను విడుదల చేయక పోవడంతో కుటుంబ పోషణ రోజు రోజుకు భారంగా మారుతుందని సిబ్బంది వాపోతున్నారు. ప్రజా ప్రభుత్వం లోనైనా తమ బతుకులు మారుతాయని ఆశలు పెట్టుకున్న సిబ్బందికి నిరాశే మిగిలింది. ఇక చేసేది ఏమీ లేక సిబ్బంది సమ్మె సైరన్ మోగించారు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందిస్తున్న సుమారు 100 వాహనాల సేవలు నిలిచిపోను న్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజక వర్గానికీ ఒక వాహనం చొప్పున 100 వాహనాలు సేవలు అందిస్తున్నాయి. 1962 పశు సంచార వాహన సేవల్లో పశు వైద్యులు పారామెడిక్, సహాయకులు, డ్రైవర్ లు సేవలు అందిస్తుండగా సిబ్బందికి గత కొన్ని నెలలుగా వేతనాలు లేక ఆర్ధిక భారంతో కొట్టుమిట్టాడుతు న్నారు. క్షేత్రస్థాయిలో మూగ జీవాలకు సేవలు అందిస్తున్న ప్రజల నుండి అభినందనలు తప్ప ప్రభుత్వం నుండి నిధులు అందక సిబ్బంది వేతనాలు మాత్రం అండడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందిం చి 1962 మూగజీవాల సేవల ను పటిష్టంగా అమలుపరిచి క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి సిబ్బందిని ఆదుకోవాలని కోరారు. గతంలోమెరుపు సమ్మె కు పిలుపునివ్వడం తో ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని ప్రజా ప్రభుత్వం మీద నమ్మకంతో సిబ్బంది కుటుంబ పోషణ భారం అవుతున్న సేవలు మాత్రం నిబద్ధతతో చేస్తున్నామని ప్రభుత్వం స్పందించి తక్షణమే నిధులను విడుదల చేయాలని లేదంటే సమ్మెకు దిగుతామని ఉద్యోగులు హెచ్చరించారు.

## శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న పట్నం మహేందర్ రెడ్డి





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ కీసరగుట్ట మేడ్చల్ జిల్లా: కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామిని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ శర్మ పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించినారు ఈనెల 26 నుండి ప్రారంభమయ్యే శివరాత్రి బ్రహ్మోత్సవాల కు సుమారు 6 లక్షల మంది భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు కల్పించాలని సూచించారు. భక్తుల కోసం 350 ఆర్టీసీ బస్సులు, బస్ స్టాప్ నుండి గుట్ట పైకి 8 ఉచిత బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు.

40 మంది అధికారుల పర్యవేక్షణలో 1800 మంది పోలీసులతో గట్టి బందోబస్తు, పార్కింగ్, మంచినీటి సదుపాయాలు, వైద్య సేవలు, పారిశుధ్యం వంటి ఏర్పాట్లు చేయాలన్నారు.

## అర్హులైన 71 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ ప్రతి నిరుపేదలకు ఇళ్లు ఉండాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు లో భాగంగా అర్హులకు ఇళ్ళను అందించడమే కాకుండా మౌళిక వసతులను కల్పిస్తున్నామని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కీసర మండలంలోని కీసర, చీర్యాల గ్రామాలలో అర్హులైన 71 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను పంపిణీ చేసే కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు రేషన్ కార్డు, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని అన్నారు. పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల కాలనీలలో మంచినీటి సదుపాయాలు, మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసి, ప్రస్తుతం ఎకరాకు రూ. 6000 చొప్పున రైతు భరోసా అందిస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ, ఎవరు కార్డు రాలేదని బెంగ పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు

### -బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి పృథ్వీరాజ్





పటాన్‌చెరు: ఫిబ్రవరి 12 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

జిన్నారం మండలంలోని నల్తూరు గ్రామంలో జరిగిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలలో బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి పృథ్వీరాజ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో 113వ డివిజన్ కార్పొరేటర్ ఆదర్శ్ రెడ్డి , గోవర్ధన్ రెడ్డి , వెంకటేష్ గౌడ్ , నాయకోటి రాజేష్, శివ, మనిక్ యాదవ్, భీమ్, గ్రామస్థులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మా ఆలయాల అభివృద్ధికి నిధులివ్వండి ఎంపీ డీకే అరుణ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12**

ఢిల్లీలో మహబూబ్ నగర్ ఎంపీ అరుణ బిజీ, బిజ బుధవారం కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తో కీలక భేట ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అలంపూర్ లోని ఐదవశక్తి పీఠం జోగులాంబ టెంపుల్ తో పాటు కురుమూర్తి, మన్నెంకొండ, మల్దకల్ తిమ్మప్ప దేవాలయాల అభివృద్ధికి ప్రసాద్ స్కీం కింద నిధులు ఇవ్వాలని వినతిపత్ర ఎంపీ. అరుణ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గంజేంద్రసింగ్ షెకావత్

# బర్డ్ ఫ్లూ ప్రభలుతున్న నేపథ్యంలో చికెన్ సెంటర్లలో కోళ్లు స్వాధీనం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉమ్మడివరం నియోజకవర్గం ముమ్మిడివరం నగర పంచాయతీ కమీషనర్ ఆద్వర్యంలో ముమ్మిడివరం పదిధిలోని చికెన్ సెంటర్లపై దాడులు నిర్వహిస్తున్నారు తమ సిబ్బందితో కలిసి కమీషనర్ స్వయంగా చికెన్ సెంటర్లవద్ద చంపి వేలాడకట్టిన కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. బర్డ్ ఫ్లూ ప్రభలుతున్నందున కొన్నాళ్ళపాటు కోడిమంసం విక్రయాలు నిలుపుదల చేయాలని చికెన్ సెంటర్ల నిర్వాహకులకు కమీషనర్ ఆదేశాలు జారీచేసారు. ఒక షాపులో ఫ్రీజ్ లో నిలువచేసిన కుళ్లిపోయిన చికెన్ స్వాధీనం చేసుకుని డంపింగ్ యార్డులో దానిని కప్పిపెట్టారు. షాపు యజమానికి ఇరవై అయిదువేల రూపాయలు జరిమానా విధిస్తామని తెలిపారు. ప్రజలు కోడిమాంసం తినకుండా ఉండాలని బర్డ్ ఫ్లూ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని కమీషనర్ విజ్ఞప్తి చేస్తున్నారు...

# నో పాలిటిక్స్ఓన్లీ సినిమా చిరంజీవి.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12**

బ్రహ్మానందం సినీ ఈవెంట్‌లో చిరంజీవి క్లారిటీ. జీవితాంతం రాజకీయాలకు దూరంగాఉంటానని చిరంజీవి ప్రకటన. కళామతల్లి సేవలోనే గడిపేస్తానంటున్న చిరంజీవి. పెద్దలను కలిసేది పాలిటిక్స్ కోసమే అని.. కొందరు ప్రచారం చేస్తున్నారు- చిరంజీవి. సినిమా రంగానికి అవసరమైన సహకారం కోసమే కలుస్తున్నా. నా లక్ష్యాలు, సేవాభావాన్ని పవన్ నెరవేరుస్తారు. బ్రహ్మానందం సినీ ఈవెంట్‌లో చిరంజీవి క్లారిటీ.

# అల్లు అర్జున్ ను అన్ ఫాలో చేసిన రామ్ చరణ్

**కొంతకాలంగా మెగా, అల్లు కాంపౌండ్లు అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు బన్నీ, చరణ్ అభిమానుల మధ్య ఫ్యాన్ వార్**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12**

ఇన్స్టాగ్రామ్ లో బన్నీని అన్ ఫాలో చేసిన చరణ్ టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ లో సైతం అల్లు అర్జున్, రామ్ చరణ్ ఫ్యాన్ బేస్ ను సొంతం చేసుకున్నారు. ఇద్దరూ బంధువులే అయినప్పటికీ కొన్ని రోజులుగా రెండు కుటుంబాల మధ్య కొంత గ్యాప్ వచ్చిందనే చర్చ పెద్ద ఎత్తున సాగుతోంది. మెగా కాంపౌండ్, అల్లు కాంపౌండ్ అంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. మెగా, అల్లు అభిమానుల మధ్య పెద్ద ఎత్తున ఫ్యాన్ వార్ జరుగుతోంది. తాజాగా ఇన్స్టాగ్రామ్ లో అల్లు అర్జున్ ని రామ్ చరణ్ అన్ ఫాలో చేశారు. ఇప్పుడు ఈ విషయం సినీ ప్రేక్షకుల్లో పెద్ద చర్చను లేవనెత్తింది.

# మూడెకరాలలోపు రైతులకు గుడ్ న్యూస్అకౌంట్లలో డబ్బులు జమ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12**

తెలంగాణలో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మూడు ఎకరాల వరకు సాగులో ఉన్న భూములకు ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతు భరోసా నిధులు జమ చేసినట్లు ప్రభుత్వం ప్రకటన చేసింది. జనవరి 26న ఈ రైతు భరోసా పథకం కింద ప్రభుత్వ నిధుల జమను ప్రారంభించింది. ఫిబ్రవరి 5న 17.03 లక్షల మందికి, ఫిబ్రవరి 10న 8.65 లక్షల మందికి విడతల వారీగా నిధులు జమ చేసినట్లు ప్రకటించింది. కాగా ఇప్పటివరకు2 ఎకరాల లోపు ఉన్న 34 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.2200 కోట్లు జమ చేసింది. మొత్తంగా 37 లక్షల ఎకరాలకు పెట్టుబడి సాయం నగదును జమ చేసినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది.

# కాంగ్రెస్ లో చేరిన మాజీ డిస్పీ గంగాధర్, ఇండిపెండెంట్ గా పోటీ నుంచి విరమణ

**మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ఎం. గంగాధర్ బుధవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.**



**హైద్రాబాద్ నివాస్ న్యూస్ పీబ్ర వరి 12**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ నుంచి విరమించుకున్నట్లు ప్రకటించారు. ఇటీవల డిఎస్పీ పదవికి ఆయన రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీనియర్ కాంగ్రెస్ నేత వి.హన్మంతరావుతో పాటు సెక్రటేరియట్ కు వచ్చిన గంగాధర్ కు మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికార అభ్యర్థి డా. వి. నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాల్సిందిగా మంత్రి ఆయనకు సూచించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# లావుడియా తండా లో ఘనంగా తుల్జా భవాని దేవుని పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది

**ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ జర్నలిస్ట్ అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్ రాజు నాయక్ శ్రవణ్ కుమార్**





**భూపాల్ పల్లి ఫిబ్రవరి 12 ( నివాస్ న్యూస్)**

భూపాలపల్లి జిల్లా:- గొల్ల బుద్ధారం లో లావుడియా విజయ రఘురాం ఇంటిలో తుల్జా భవాని పండుగ నిర్వహించడం జరిగింది లావుడియా తారాబాయి నాను నాయక్ జ్యోతి బాలునాయక్ లావుడియా శారద రాము నాయక్ చాంది దాసు నాయక్ సరోజనా లక్ష్మణ్ నాయక్ విజయ రఘురాం వనిత గోవర్ధన్ విజయ హేమానాయ క్ పల్లవి రాజు నాయక్ సరిత గణపతి సునీత సునీల్ కల్పన గోపాల్ కవిత జైపాల్ కుమారి రాజు సుజాత ఉదయ్ సింగ్ సరిత జల్ సింగ్ సంధ్యా సందీప్ మమత సంతోష్ సమ్ములు నాయక్ ట్రైబల్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్ సీనియర్ జర్నలిస్ట్ భూక్య శ్రావణ్ కుమార్ మాజీ ఎంపిటిసి సోము నాయక్ నారాయణ సింగ్ గులాబ్ సింగ్ రవినాథ్ వెంకటేష్ విటల్ బలరాం నాయక్ తులసి రామ్ నాయ మురళి కిరణ్



రవి కిషన్ నాయక్ నందా నాయక్ పోకర్ నాయక్ రతన్ సింగ్ సుమన్ రాజేష్ బాబురావు తిరుపతి మొదలైన వారు ఈ కార్యక్రమానికి పాల్గొని తుల్జా భవాని దేవుని ఆశీస్సులు పొందడం జరిగిందిఈ బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమానికి విజయవంతం చేయడం జరిగింది

# గంగవరం మాఘ పౌర్ణమి తీర్థ మహోత్సవానికి ఊరేగింపుగా తరలివెళ్లిన నెల్లిముక్కు భజన బృందం

**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12**

ప్రాచీన గంగవరం కొండపై కొలువై ఉన్న మాధవస్వామి మాఘ పౌర్ణమి తీర్థ మహోత్సవానికి పూర్వీకుల నుండి వస్తున్న ఆచార సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రతి ఏడాది నెల్లిమొక్కు గ్రామపంచాయతీ తరపున భజన బృందం (చెట్టు భజన) ఈ ఏడాది కూడా భజన బృందం తీర్థ మహోత్సవాలలో పాలుపంచుకోని భజన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనధి కాలం నుంచి స్వర్గీయ పులి భూలోక రెడ్డి నిర్వహణలో ఈ యొక్క కార్యక్రమం మాఘా పౌర్ణమిలో ప్రదర్శించడం ఆనవాయితీలో భాగంగా కీర్తిశేషులు భూలోక రెడ్డి తనయుడు పులి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విశాఖ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పూర్వీకుల నుండే వస్తున్న ఆచార సాంప్రదాయాలకు అనుగుణంగా ఈ ఏడాది తన కర్తవ్యం నిర్వహించి భజన బృందానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు అలాగే మాధవ స్వామి ఆశీస్సులు, పార్వతీ పరమేశ్వర ఆశీస్సులు గ్రామపంచాయతీ ప్రజలందరిపై ఉంటూ ప్రజలందరూ



ఆయురారోగ్య ఐశ్వర్యాలతో తూడనాడాలని భగవంతుని వేడుకున్నారు.ఈ భజన బృందం కార్యక్రమంలో ముద్దుర్తి శ్రీరామ్మూర్తి యంపాడ అప్పలరెడ్డి, నీలారెడ్డి, గండి బాబు, ముద్దుర్తి రాము, బత్తిన సన్యాసిరావు, కొయ్య అప్పలరెడ్డి, బత్తిని పెంటయ్య, ధర్మాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొని తీర్థ మహోత్సవములో జన సమూహము నడుమ భక్తి గీతాలతో, ఆట పాటలతో భజనన ప్రదర్శించారు.

# దశదిన కర్మలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**ములుగు మంగపేట నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12**

బుధవారం రోజున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ, దనసరి సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి సూచనల మేరకు, మంగపేట మండల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమరం బాలన్న నాన్న వీరయ్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యం తో స్వర్గస్తులవ్వగా ఈరోజు జరిగిన దశదినకర్మలకు హాజరయ్యి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అదే గ్రామానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెందిన కొమరం వెంకటేశ్వర్లు కుమారుడు గత కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్లో ప్రమాదవశాత్తు గాయపడగా వారిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో ఈ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగల బుచ్చిరెడ్డి, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రామ్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఆకుతోట




వెంకన్న,మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు జంగం భానుచందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సున్నం సమ్మయ్య, సప్పిడి వెంకటేశ్వర్లు,పొట్రూ సమ్మయ్య కొమరం రామకృష్ణ, మండల సీనియర్ నాయకులు. మాజీ సర్పంచ్ పైడిపల్లి వెంకటేశ్వర్లు, కొమరం సారయ్య, ఎడ్ల నరేష్, మహమ్మద్ ఆశి,చిన్న అబ్బులు,మద్దెల ప్రవీణ్, అచ్చులు, కొండా నాగరాజు,దివాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమ నాయకుడు కేకే ను మోసం చేసి టికెట్ తీసుకున్న కేటీఆర్

సిరిసిల్ల :**నివాస్ న్యూస్ ప్రతినిధి** అడ్డదారులకు కేరాఫ్ బిఆర్ఎస్ పార్టీయేనని, ఉద్యమ నాయకుడు కేకే మహేందర్ రెడ్డి ని మోసం చేసి కేటీఆర్ టికెట్ తీసుకున్నాడని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. బుదవారం ఆయన సిరిసిల్ల ప్రెస్ క్లబ్లో స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం కలిసి పోటీ చేద్దామని హామీ ఇచ్చి, కాంగ్రెస్ అధినాయకత్వాన్ని కెసిఆర్ మోసం చేసి అడ్డదారిలో అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. సమగ్ర కుటుంబ సర్వే పేరిట చేసిన సర్వే రిపోర్ట్ 10 ఏళ్లుగా కేసీఆర్ బయట పెట్టలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణనపై విమర్శలు చేసే హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదని సూచించారు. పదేళ్లలో అప్పుల కుప్పగా తయారైన తెలంగాణ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శనంలో అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు పెడుతుందని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు పోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, నేతలపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదని, ఇకపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# అయోధ్య రామాలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ మృతి



లక్నో హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12

లక్నోలోని ఎస్‌జీపీజీఐలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సత్యేంద్ర దాస్ బీపీ, షుగర్‌తో బాధ పడుతూ ఇటీవలే ఆస్పత్రిలో చేరిన సత్యేంద్ర దాస్

# ఏపి. కోళ్ల లను తెలంగాణ లోకి రాకుండా చేక్ పోస్టు ఏర్పాటు



జోగులాంబ జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12

జోగులాంబ గద్వాల జిల్లా పుల్లూరు గ్రామం దగ్గర ఏపీలో బ్లడ్ ఫ్లూ వైరస్ కారణంగా భారీ సంఖ్యలో కోళ్లు చనిపోతున్నాయన్న కారణంగా ఏపీ నుండి తెలంగాణ లోకి కోళ్ల లోడుతో వస్తున్న లారీలను రాకుండా పుల్లూర్ టోల్ ప్లాజా వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసిన పోలీసులు, అడ్డుకొని వెనక్కి జిల్లా వెటర్నరీ అధికారులు అడ్డుకొని వెనక్కి పంపుతున్నారు. ఇంక పూర్తి సమాచారం తేలియల్సి ఉన్నాది.

# సమ్మక్క సారలమ్మ మొక్కులకు బర్డ్ ఫ్లూ గండం కోడి తెద్దామంటే ఆలోచిస్తున్న భక్తులు!



హైదరాబాద్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12

నేటి నుంచి మేడారం సమ్మక్కసారలమ్మ మిని జాతర ప్రారంభమైన నేపద్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వనదేవతలకు మొక్కులు సమర్పించడం జోరుగా కొనసాగుతుంది. మొక్కులో భాగంగా భక్తులందరూ కోళ్లు కోసి సమర్పించడం ఆనవాయితి. ఐతే కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకిన కారణంతో చికెన్ తినవద్దని ప్రభుత్వం హెచ్చరించడంతో భక్తులు అయోమయంలో ఉన్నారు. రేట్లు తగ్గడంతో కొందరు కోళ్లు కొంటుంటే, బర్డ్ ఫ్లూ భయంతో మరికొందరు మనకెందుకులే అని కొనకుండానే వెనుదిరుగుతున్నారు.

# బంజారాల ఆరాధ్యదైవం మహావీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా 15 న నిర్వహించే ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానం.



హైద్రాబాద్ :-నివాస్ న్యూస్ ప్రతినిధి

బంజారాల ఆరాధ్యదైవం మహావీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈ నెల 15 న నిర్వహించే ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. మంత్రి ధనసరి సీతక్క, గిరిజన సంఘాల ముఖ్య నాయకులు ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వానం అందించగా, ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు.

# త్వరలో మాజీమంత్రి హరీష్ రావు పాదయాత్ర



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12

సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సంగమేశ్వర ఆలయం వద్ద పాదయాత్రను ప్రారంభించనున్న హరీష్ రావు ఆ ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టు ప్రాంతాల్లో వారం రోజులు.. 130 కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్న హరీష్ రావు గ్రామాల్లో రోజుకో సభ చివరి రోజు సభకు హాజరు కానున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

# పాలకులు ఎవరైనా కార్మిక వ్యతిరేకులే



నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : పాలకులు ఎవరైనా కార్మికుల,కర్షక వ్యతిరేకులేనని,ప్రతిపక్షంలో ఉన్నప్పుడే మద్దతు తెలుపుతారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. ఉద్యోగ,కార్మికుల సమస్యల పట్ల పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ, అనునిత్యం శ్రామిక వర్గం ప్రయోజనాల కోసమే సీఐటీయూ పని చేస్తుందని ఆయన ఉద్ఘాటించారు. వ్యవసాయ కళాశాల కాంట్రాక్ట్ కార్మికులు 30 మంది సీఐటీయూ లో బుధవారం చేరారు. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ పాలక ప్రభుత్వం ఏదైనా కార్మిక ఉద్యోగుల హక్కులను మరిచి పరిపాలన నిర్వహిస్తున్నారని, పెరుగుతున్న ధరలతో కొరతలు వేతనాలతో భద్రత లేని ఉపాధి తో కార్మికులు సతమతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఏ రంగంలో పనిచేస్తున్న కార్మికులైనా వారందరినీ ఐక్య పరిచి కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులుగా భూపతి శ్రీనివాసరావు, పి.నాగమణి, కోశాధికారిగా ఖరీమా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ రాష్ట్ర నాయకులు సాలార్,రత్నం, సత్యవతి, సీత,సలీమా తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ దుబ్బాక రెవెన్యూ ఇన్స్పెక్టర్!




దుబ్బాక నివాస్ న్యూస్ ఫిబ్రవరి 12

అప్పనపల్లి గ్రామంలోని పట్టా భూమి సక్సేషన్ రిజిస్ట్రేషన్ కోసం లక్ష రూపాయల డిమాండ్ చేసిన రెవెన్యూ అధికారి మణ్యం నరసింహ రెడ్డలి అవినీతి నిరోధకశాఖను ఆశ్రయించిన బాధితులు నేడు లక్ష రూపాయలు తీసుకుంటుండగా పట్టుకున్న అనిశా అధికారులుటీ కొట్టులో డబ్బు తీసుకుని పట్టుబడి అరెస్టు అయిన నరసింహ రెడ్డిని కోర్టులో ప్రవేశపెడతామన్న అనిశా అధికారులు

# ఉక్కులో విధులు నిర్వర్తిస్తున్న కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ప్రోత్సహించాలి వైయస్సార్ టి యు సి యూనియన్ ప్రధాన కార్యదర్శి డీవీ రమణ





గాజువాక, నివాస్ న్యూస్, ఫిబ్రవరి 12

పరిశ్రమ పురోగతికి నిరంతరం అంకితమవుతూ సంస్థను లాభాల బాటలో నడిపించడానికి అహోరాత్రులు అంకితభావంతో విశిష్టమైన సేవలను అనిర్వచనీయమైన రీతిలో అందిస్తూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని ఆసియాలో అతిపెద్ద పరిశ్రమగా ప్రపంచంలో అతిపెద్ద రెండవ పరిశ్రమగా వినుతికెక్కడానికి ప్రధానమైన భూమికను పోషిస్తున్న ఉక్కు కార్మికులకు యాజమాన్యం తగన భద్రతను కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని,అంతేకాకుండా కార్మికుల భద్రత విషయంలో స్టీల్ వైయస్సార్టీయూసీ అలుపెరుగని పోరాటాలు ఉద్యమాలు చేయడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని ఉక్కు వైయస్సార్టీయూసీ ప్రధాన కార్యదర్శి ధర్మాల వెంకటరమణారెడ్డి(డీవీ రమణ)అన్నారు,వైయస్సార్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ లో ఉన్న భద్రత(సేఫ్టీ)కార్యాలయంలో డిప్యూటీ జనరల్ మేనేజర్(డీజీఎం)ఎంఎస్ఎన్ రాజు ఛాంబర్ లో వ్యక్తిగతంగా కలిసిన యూనియన్ ప్రతినిధులు ఉక్కు కర్మాగారంలో ఉన్న బ్లాస్ట్ ఫర్నేస్(బీఎఫ్)నుంచి సింటర్ ప్లాంట్ వరకు,అలాగే ఆర్ఎంహెచ్పీ నుంచి కోకో ఓవెన్,తదితర ప్రాంతాల్లో నెలకొన్న భద్రతా వైఫల్యాలను,అందుకు కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సేఫ్టీ డీజీఎం ఎంఎస్ఎన్ రాజు,ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు,దీనిపై తక్షణమే స్పందించిన సేఫ్టీ డీజీఎం ఎంఎస్ఎన్ రాజు యూనియన్ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికుల భద్రతా విషయంలో అలసత్వం వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని,వెంటనే వాటిని సరిదిద్దడానికి మా వంతు ప్రయత్నం మేము త్రికరణశుద్ధిగా చేయడం జరుగుతుందని హామీనిచ్చారు,ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని యూనియన్ ప్రధాన కార్యదర్శి డీవీ రమణారెడ్డి మాట్లాడుతూ కార్మికుల భద్రతకు సంక్షేమానికి వైయస్సార్టీయూసీ నిత్యం అలుపెరుగని పోరును చేస్తుందని,వైయస్సార్ ట్రేడ్ యూనియన్ సంపూర్ణ సహాయ సహకారాలను ఎల్లవేళలా మీకు అందజేయడం జరుగుతుందని,అంతేకాకుండా మీవంతు సంపూర్ణ సహాయ సహకారాలు ఉక్కు కార్మికులకు అందజేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కర్రి దాలినాయుడు,ఉపాధ్యక్షులు ఎన్నేటి వెంకటరమణ,ప్రతినిధులు గల్లా శంకర్ సాయిరామ్,దల్లి మహేశ్వర రెడ్డి,శశిభూషణ్ రావు,నమ్మి శ్రీనివాస ప్రసాద్,గొందేశి శ్రీనివాస రెడ్డి,దేవాడ శ్యామ్ రెడ్డి,యూనియన్ కార్యవర్గ సభ్యులు,ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు, కార్యక్రమానికి ముందుగా సేఫ్టీ డీజీఎం ఎంఎస్ఎన్ రాజును యూనియన్ అధ్యక్షులు కర్రి దాలినాయుడు,ప్రధాన కార్యదర్శి ధర్మాల వెంకటరమణారెడ్డి(డీవీ రమణ),తదితరులు దుశ్శాలువ జ్ఞాపిక పూలబొక్కెలతో సత్కరించారు.

# ఆర్టీసీ బస్సు ప్రమాదం.. మృతురాలి టుంబానికి రూ.9 కోట్లు పరిహారం



నివాస్ న్యూస్ ప్రతినిధి ఢిల్లీ: ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన అమెరికాలో ఉద్యోగం చేస్తున్న మహిళ కుటుంబానికి రూ. 9.64కోట్లు పరిహారాన్ని ఏపీఎస్ఆర్టీసీ చెల్లించాలని సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఈ మేరకు జస్టిస్ సంజయ్‌కరోల్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రలతో కూడిన ధర్మాసనం తీర్పునిచ్చింది. లక్ష్మి నాగళ్ల అనే మహిళ 2009 జూన్ 13న భర్త, ఇద్దరు కుమార్తెలతో కారులో అన్నవరం నుంచి రాజమహేంద్రవరానికి వెళుతుండగా ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఆ ప్రమాదంలో లక్ష్మి మృతి చెందారు. అమెరికాలో కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ చేసి ఆ దేశ శాశ్వత నివాసిగా ఉన్న తన భార్య అక్కడ నెలకు 11,600 డాలర్లు సంపాదిస్తున్నారని, ఆమె మరణానికి కారణమైన ఆర్టీసీ నుంచి రూ. 9 కోట్ల పరిహారం ఇప్పించాలని మృతురాలి భర్త శ్యాంప్రసాద్ నాగళ్ల సికింద్రాబాద్ మోటార్ యాక్సిడెంట్స్ ట్రైబ్యునల్‌లో కేసు వేశారు. వాదనలు విన్న ట్రైబ్యునల్ రూ. 8.05 కోట్ల పరిహారం చెల్లించాలని ఏపీఎస్ఆర్టీసీని 2014లోనే ఆదేశించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టును ఏపీఎస్ఆర్టీసీ ఆశ్రయించింది. రూ. 5.75 కోట్లు చెల్లించాలని హైకోర్టు తీర్పునిచ్చింది. తీర్పును సవాలు చేస్తూ మృతురాలి భర్త సుప్రీంకోర్టుకు వెళ్లగా.. రూ. 9,64,52,220 పరిహారం కింద చెల్లించాలని ఏపీఎస్ఆర్టీసీని ధర్మాసనం ఆదేశించింది.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి

రాయపోల్ : రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం వీరానగర్ లో ప్రజలకు ఎన్నికల నిర్వహణ, సైబర్ నేరాలు, సీసీ కెమెరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణకు సీసీ కెమెరాలు చాలా ముఖ్యమన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దాన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ వ్యక్తిగత సమాచారం వద్దన్నారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హైలైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించిన, అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన మేడారం చిన్న జాతర.. పోటెత్తిన భక్తులు









నివాస్ న్యూస్ ప్రతినిధి

తాడ్వాయి : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని వనదేవతలు సమ్మక్క సారలమ్మ చిన్నారి జాతర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మేడారం వనదేవతల జాతర ఆదివాసి ఆచారాల సాంప్రదాయాల ప్రకారం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. రెండేళ్లకోసారి జరిగే మాహా జాతర తర్వాత సంవత్సరం జరిగే చిన్న జాతర. మినీ జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్రాల నుండి సందర్శకులు భారీగా తరలివచ్చారు. జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించి వనదేవతలను దర్శించుకుంటున్నారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు- గోవిందరాజు వనదేవతలకు బంగారాన్ని (బెల్లం) సమర్పించి ముక్కులు చెల్లించుకుంటున్నారు. నేటి నుండి ప్రారంభమైన మినీ జాతర ఈ నెల 15 వరకు కొనసాగనుంది. అధికారులు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జాతర పరిసరాలను వివిధ శాఖ అధికారులతో సందర్శించి పరిశీలించారు. నిరంతరం మినీ జాతర కార్యక్రమాల్లో నిరంతరం సందర్శించి పరిశీలించారు. జాతర అభివృద్ధి పనులు భక్తులకు సౌకర్యం ఉండే విధంగా అన్ని సౌకర్యాలు చేపట్టారు.

మేడారంలో పోలీసుల భారీ బందోబస్తు

మినీ మేడారం జాతర బుధవారం ఘనంగా ప్రారంభం కాగా భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ముందుగానే ప్రణాళిక ప్రకారం ములుగు జిల్లా ఎస్పీ శబరిస్ ముందస్తు చర్యలు చేపట్టారు. మేడారంలో అసాంఘిక కార్యక్రమాలు, క్రైమ్ లు, దొంగతనాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 1000 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా మినీ మేడారం జాతరలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీసులు ఎప్పటికప్పుడు ద్విచక్ర వాహనాల ద్వారా, కంట్రోల్ రూమ్ లో నిరంతరం పరిశీలిస్తూ సందర్శకులు సురక్షితంగా వనదేవతలను దర్శించుకుని వెళ్లే విధంగా అన్ని చర్యలు చేపట్టారు.

నిరంతర విద్యుత్ వెలుగులు

మినీ మేడారం జాతరలో సిఎండి వరుణ్ రెడ్డి మినీ జాతరను ముందస్తుగానే సందర్శించి విద్యుత్ శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అప్పటినుండి భూపాలపల్లి ములుగు జిల్లాల ఎస్సీ మల్సూర్ నాయక్, ములుగు జిల్లా ఎన్పీడీసీఎల్ డిఇ పులుసం నాగేశ్వరరావు లు నిరంతరం జాతరలో ఉంటూ విద్యుత్ నిరంతరం ఉండేలా చర్యలు చేపట్టారు. మేడారంలో నిరంతర విద్యుత్ వెలుగులు విరిజంబుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

సురక్షితమైన ఆర్టీసీ బస్సు సౌకర్యం

మేడారం మినీ జాతరకు గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేకమైన ఆర్టీసీ బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేశారు. 200 బస్సులు 400 సర్వీసులతో ఆర్టీసీ బస్సు సురక్షితంగా ప్రయాణిస్తుంది. భక్తులు ఆర్టీసీ బస్సు ద్వారా గద్దెల ప్రాంగణంలో దిగి వనదేవతలను దర్శించుకుని మళ్ళీ ఆర్టీసీ బస్సుల ద్వారా సురక్షితంగా ఇండ్లలకు వెళ్లే విధంగా అన్ని చర్యలు తీసుకున్నారు.

నిరంతర వైద్య సేవలు

మేడారం మినీ జాతరలో భక్తులకు అనారోగ్య సంబంధించిన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారు. మినీ జాతరకు వారం రోజుల ముందు నుండే వైద్య సేవలు అందిస్తున్నారు. ఏదైనా ఎమర్జెన్సీ ఆరోగ్య సమస్యలు వస్తే 108 వాహనాలను కూడా అందుబాటులో ఉంచారు. మేడారానికి వచ్చే భక్తులకు ఆరోగ్య వైద్య పరంగా సేవలందిస్తున్నారు.

ఎండోమెంట్ అధికారులు, పూజారులు భక్తులకు మెరుగైన సౌకర్యాలు

ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, పూజల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, అధ్యక్షులు సిద్దబోయిన భోజారావు, ప్రధాన పూజరి రానా రమేష్ లు దగ్గర ఉండి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా, తొక్కిసలాటలు జరగకుండా పోలీసుల సహకారంతో ఎలాంటి దొంగతనాలు జరగకుండా భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తూ, వనదేవతల దర్శనాలను సులువుగా జరిగే విధంగా గద్దెల ప్రాంగణంలో ఉండి దర్శనాలు చేస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లో ఉన్నవారికి మంచినీటి సౌకర్యం కూడా కల్పించారు.

తప్పిపోయిన వారి సేవ కేంద్రాలు


తప్పిపోయిన భక్తులకు కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు మైకుల ద్వారా అనౌన్స్ చేసి తప్పిపోయిన వారిని వారి కుటుంబ సభ్యులకు అందజేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఎక్కడ తప్పిపోయిన వారిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అందజేస్తున్నారు.

## ఆరంజ్ అందాల మీనూ ని చూశారా!




తాజాగా మీనాక్షి చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆరంజ్ కలర్ ఔట్ ఫిట్‌లో మీనాక్షి చౌదరి నడుము ఒంపులు చూపిస్తూ నాభి అందాలతో మతి పోగొడుతోంది 'ఇచట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలను ఈ అమ్మడు సొంతం చేసుకుంది. మొదటి సినిమా కమర్షియల్‌గా నిరాశ పరచినా ఆ తర్వాత ఖిలాడి, హిట్ 2 సినిమాల్లోనూ ఆఫర్లు దక్కించుకోవడం ద్వారా టాలీవుడ్‌లో స్టార్‌డం దక్కించుకుంది. గత ఏడాది ఈ అమ్మడికి అత్యంత కీలకమైన సంవత్సరంగా చెప్పుకోవచ్చు. 2024 ఆరంభంలో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'గుంటూరు కారం' సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించిన విషయం తెల్సిందే. గుంటూరు కారం సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచిన ఆ తర్వాత వచ్చిన సినిమాలతో మీనాక్షి చౌదరికి మంచి గుర్తింపు లభించింది. ముఖ్యంగా ఏడాది చివర్లో వచ్చిన 'లక్కీ భాస్కర్' సినిమా భారీ విజయాన్ని తెచ్చి పెట్టింది. ఆ తర్వాత వచ్చిన మట్కా, మెకానిక్ రాకీ సినిమాలు సైతం మీనాక్షి చౌదరిని ప్రేక్షకులకు మరింత చేరువ చేశాయి. గత ఏడాది చేసిన సినిమాలన్నీ ఒక ఎత్తు అయితే 2025 సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మరో ఎత్తు. వెంకటేష్ తో కలిసి నటించిన మీనాక్షి చౌదరికి కెరీర్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయం దక్కింది. రూ.300 కోట్ల వసూళ్లు సాధించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మీనాక్షి చౌదరి ఫుల్ బిజీ కాబోతుంది. యువ సామ్రాట్ ఇక మరింత జాగ్రత్తగా! సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో మీనూ పాత్రలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించి మెప్పించింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. సోషల్ మీడియాలోనూ ఈ అమ్మడి క్రేజ్ విపరీతంగా పెరిగింది. తాజాగా మీనాక్షి చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

## సాహో శ్రద్ధ రెబలిజం



ఇదిలా ఉంటే శ్రద్ధా కపూర్ హాలి ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత మ్యాగజైన్ కవర్ పేజీపై శ్రద్ధా లుక్ ఇప్పుడు యూత్ లో హాట్ టాపిగ్గా మారింది. తో దక్షిణాదికి పరిచయమైంది శ్రద్ధా కపూర్. ఈ బ్యూటీ అందచందాలు, డీసెంట్ పెర్ఫామెన్స్ యూత్ ని ఆకర్షించాయి. బాలీవుడ్ లో బిజీ నాయికగా కెరీర్ ని కొనసాగిస్తున్న శ్రద్ధా ఇటీవలే ఎన్టీఆర్ – హృతిక్ కాంబినేషన్ లో వస్తున్న ప్రత్యేక గీతంలో నర్తించేందుకు అంగీకరించిందని కథనాలొచ్చాయి. బన్ని పుష్ప 2 లో ఆఫర్ ని కాదనుకున్నా ఎన్టీఆర్ సినిమాపై ఆసక్తిని కనబరచడంపై ఫ్యాన్స్ లో చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే శ్రద్ధా కపూర్ హాలి ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత మ్యాగజైన్ కవర్ పేజీపై శ్రద్ధా లుక్ ఇప్పుడు యూత్ లో హాట్ టాపిగ్గా మారింది. శ్రద్ధా కపూర్ స్టైలిష్, స్పైసీ అవతార్ లతో మతులు చెడగొట్టింది. అంతేకాదు శ్రద్ధా మునుపెన్నడూ కనిపించనంత రెబల్ గా కనిపించిందని యూత్ కామెంట్ చేస్తున్నారు. శ్రద్ధా కపూర్ స్టైల్ ఐకాన్‌గా చార్ట్‌లో గేమ్ ఛేంజర్ గా ఎదిగింది. ది నాడ్ ఫోటోషూట్ కోసం తెలుపు రంగు ఉన్నితో తయారు చేసిన టాప్‌ను ధరించిన శ్రద్ధా, ఆస్కార్ డి లా రెంటా అల్మారాల నుండి వన్-సైడ్ స్లీవ్‌లను ఎంపిక చేసుకుంది. తన లుక్‌ను బ్లాక్ లెదర్ షార్ట్స్ తో మ్యాచ్ చేసింది. మ్యాచింగ్ బ్లాక్ బూట్లు- చైన్ నెక్లెస్‌తో లుక్ ని యాక్సెసరైజ్ చేసింది. మినిమల్ మేకప్ శ్రద్ధాలో హాలి కంటెంట్ ని రెట్టింపు చేసింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. శ్రద్ధా కెరీర్ పరంగా పూర్తి బిజీగా ఉంది. ఈ భామ తదుపరి మడాక్ ఫిలింస్ ఫ్రాంఛైజీలో కొనసాగుతుంది. అలాగే క్రిష్ 4లోను నటించే అవకాశం ఉందని కథనాలొచ్చాయి.


## వర్మ 'శారీ' సైకో.. ట్రైలర్ చూశారా?




ఇప్పుడు ఆయన సమర్పణలో వస్తున్న చిత్రం శారీ కూడా అలాంటిదే. యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా థ్రిల్లర్ జానర్‌కి చెందినదిగా రూపొందింది. ఇటీవల సినిమాల్లో వైవిధ్యం కోసం ప్రయత్నించే దర్శకులు చాలా మంది ఉన్నప్పటికీ, రామ్ గోపాల్ వర్మ మాత్రం ఎప్పటికీ ట్రెండ్ కి ముందుగా ఉంటాడు. సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా ఆయన నుంచి వచ్చే ప్రతి సినిమా ఏదో ఒక కొత్త అంశాన్ని హైలెట్ చేస్తోంది. ఇప్పుడు ఆయన సమర్పణలో వస్తున్న చిత్రం శారీ కూడా అలాంటిదే. యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమా థ్రిల్లర్ జానర్‌కి చెందినదిగా రూపొందింది. సోషల్ మీడియాలో అమాయకంగా ప్రేమలో పడడం, అది ఎలాంటి భయానక పరిణామాలకు దారితీస్తుందో చూపించే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. వర్మ ఈ సినిమాకు కథను అందించగా గిరి కృష్ణ కమల్ దర్శకత్వం వహించారు. ఇక ట్రైలర్ విషయానికి వస్తే, శారీ ప్రధానంగా ఓ అమ్మాయి చీరలో కనిపించడాన్ని చూస్తున్న అబ్బాయి, ఆమెను వెంబడించడం, చివరకు ఆ క్రమంలో చోటు చేసుకునే భయంకర పరిణామాలను హైలెట్ చేస్తోంది ఇలాంటి కథని ఎంచుకోవడం రామ్ గోపాల్ వర్మ స్పెషాలిటీ. సోషల్ మీడియా కారణంగా యువత ఎలా ప్రభావితమవుతుందో చూపించే ప్రయత్నం చేశారు. ట్రైలర్ చూస్తే మొదట ఆరాధ్య దేవి పాత్ర మామూలుగానే కనిపించినా, ఆమె చుట్టూ అబ్బాయి తిరుగుతున్న తీరు కాస్త భయాన్ని రేకెత్తిస్తుంది. ట్రైలర్‌లో కథ ఎలా నడుస్తుందనే విషయాన్ని క్లియర్‌గా చూపించారు. ఫొటోగ్రాఫర్‌గా ఉన్న యువకుడు ఓ అమ్మాయిని చూసి ఆకర్షితుడవుతాడు. ఆమెను సోషల్ మీడియాలో టార్గెట్ చేస్తాడు. అంతటితో ఆగకుండా ఆమె జీవితంలోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తాడు.

నివాస్ న్యూస్ సినిమా

## కాక పుట్టించే బ్యూటీ క్రేజీ ఛాన్సులకు దూరంగా!



యంగ్ బ్యూటీ ఇవానా గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు 'లవ్ టుడే' సినిమాతో తెలుగు నాట బాగా ఫేమస్ అయింది. యంగ్ బ్యూటీ ఇవానా గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు 'లవ్ టుడే' సినిమాతో తెలుగు నాట బాగా ఫేమస్ అయింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీతో యువతకి బాగా రీచ్ అయింది. 'లవ్ టుడే' తమిళ అనువాద చిత్రమైనా సక్సెస్ ఆమెకు మంచి గుర్తింపును తీసుకొచ్చింది. దీంతో తెలుగులో మంచి కెరీర్ ఉంటుందని అంతా భావించారు. కానీ అమ్మడి కెరీర్ మాత్రం అలా సాగడం లేదు. 'లవ్ టుడే' తర్వాత తెలుగులో ఓ సినిమాకి సైన్ చేసింది. అదే 'సెల్ఫిష్'. దిల్ రాజు తమ్ముడు కుమారుడు అశిష్ రెడ్డి హీరోగా మొదలైన ప్రాజెక్ట్ ఇది. అయితే ఈసినిమా ప్రారంభమై చాలా కాలమవుతుంది. ఇంకా ఈ సినిమా సెట్స్ లోనే ఉంది. దిల్ రాజుసొంత నిర్మాణ సంస్థలోనే పట్టాలెక్కించిన చిత్రమిది. అయితే ఇదే సమయంలో రాజుగారు కొన్ని భారీ బడ్జెట్ చిత్రాలు కూడా పట్టా లెక్కించారు. దీంతో నిర్మాణ పరంగా ఇబ్బందులు తలెత్తడంతో సెల్ఫిష్ ని తాత్కాలికంగా వాయిదా వేసారు.